ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 29.08.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రోజుల పర్యటన నిమిత్తం ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్ రిపబ్లిక్‌లకు ఈ ఉదయం బయలుదేరి వెళ్లారు.

2. నేపాల్ లో సంభవించిన ఆకస్మిక వరదల్లో మృతుల సంఖ్య 626కు పెరిగింది, 2000 మందికి పైగా గల్లంతయ్యారు.

3. ఈరోజు జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు.

4. దేశ, విదేశీ ప్రజలతో తన ఆలోచనలను పంచుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.

------------------------------

**PM-DEPARTURE STATEMENT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రోజుల పర్యటన నిమిత్తం ఉజ్బెకిస్తాన్, కిర్గిజ్ రిపబ్లిక్‌లకు ఈ ఉదయం బయలుదేరి వెళ్లారు. తన పర్యటన మధ్య ఆసియాలో భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యాలను బలోపేతం చేస్తుందని, ఈ ప్రాంతంతో నాగరికతా సంబంధాలను మరింతగా పెంపొందిస్తుందని మోదీ తన పర్యటనకు వెళ్లే ముందు చేసిన ప్రకటనలో విశ్వాసం వ్యక్తం చేశారు. వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ కనెక్టివిటీ, రక్షణ, ఇంధన రంగాలలో సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవడంపై, అలాగే 'వికసిత్ భారత్', 'యాంగీ ఉజ్బెకిస్తాన్' అనే ఉమ్మడి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంపై ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మీర్జియోయెవ్‌తో చర్చలు జరపడానికి తాను ఎదురుచూస్తున్నానని ప్రధానమంత్రి తెలిపారు.

రెండు దేశాలను కలిపి ఉంచే సన్నిహిత సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలకు నివాళిగా నిలుస్తున్న తాష్కెంట్ స్టేట్ యూనివర్శిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని శాస్త్రి మెమోరియల్, మహాత్మా గాంధీ సెంటర్‌ను కూడా తాను సందర్శిస్తానని మోదీ చెప్పారు. కిర్గిజ్ రిపబ్లిక్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు, 26వ SCO శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు తాను బిష్కెక్ వెళ్తానని ప్రధానమంత్రి తెలిపారు. తన కిర్గిజ్ రిపబ్లిక్ పర్యటన సందర్భంగా, తాను అధ్యక్షుడు జపరోవ్ ఇతర SCO నాయకులను కూడా కలుస్తానని, అలాగే 6వ ప్రపంచ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవానికి హాజరవుతానని ప్రధానమంత్రి తెలిపారు.

**NSD**

----------------------------------

**PM VISIT INTERVIEW**

ఉజ్బెకిస్తాన్‌లోని భారత రాయబారి స్మితా పంత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇరు దేశాల మధ్య సంబంధాలు వేగంగా బలపడుతున్నాయని, ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా అన్ని రంగాలలో సహకారాన్ని పెంచుకోవడంపై చర్చ జరుగుతుందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇరు దేశాల మధ్య వ్యాపారం అనేక రెట్లు పెరిగిందని, ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య అనుసంధానాన్ని మరింత మెరుగుపరచడానికి, అడ్డంకులను తగ్గించడానికి ఇరు దేశాలు చర్చిస్తాయని ఆమె తెలిపారు.

**S/B – SMITA PANT**

**NSD**

----------------------------------

**DAY- NEPAL FLASH FLOOD**

నేపాల్, టిబెట్‌లలో సంభవించిన వినాశకరమైన ఆకస్మిక వరదల కారణంగా మృతుల సంఖ్య ఈ ఉదయం నాటికి 626కు పెరిగింది, 2000 మందికి పైగా ఇప్పటికీ గల్లంతయ్యారు. నేపాల్లోని ప్రభావిత జిల్లాలంతటా గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గల్లంతైన వారిని గుర్తించడానికి, వరదల్లో చిక్కుకుపోయిన వారికి సహాయం చేయడానికి పోలీసులు స్థానికులు, ఇతర ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటున్నారని అధికారులు తెలిపారు. ప్రమాదం నుంచి బయటపడిన వారిని అధిక ప్రమాదం ఉన్న ప్రాంతాల నుండి సురక్షిత

ప్రాంతాలకు తరలిస్తున్నారు. అదనంగా, వరద శిథిలాలు, కొండచరియల కారణంగా మూసుకుపోయిన రహదారులపై అడ్డంకులను తొలగించి తిరిగి రాకపోకలు సాగించేందుకు, సహాయక చర్యలను సులభతరం చేయడానికి గాలింపు, సహాయక అధికారులు కృషి చేస్తున్నారు.

ఈ విపత్తు వల్ల ప్రభావితమైన భారత జాతీయుల కోసం సహాయక, పునరావాస ఆచూకీ కనుగొనే  సమాచారం లేదా సహాయం కోరుకునే పౌరులు MEA కంట్రోల్ రూమ్‌ను టెలిఫోన్ (+91 11 2308 8718, +91 11 2308 8719, +91 11 2301 2113), వాట్సాప్ (+91 9968291988), లేదా ఇమెయిల్ (situationroom@mea.gov.in) ద్వారా సంప్రదించవచ్చు. కాఠ్మండులోని భారత రాయబార కార్యాలయం (+977 985 131 6807, +977 970 910 7500, +977 981 032 6117)  బీజింగ్‌లోని భారత రాయబార కార్యాలయం (+86 18514284905) ద్వారా నిర్వహణలో ఉన్న ప్రత్యేక అత్యవసర సంప్రదింపు లైన్‌ల ద్వారా కూడా మంత్రిత్వ శాఖ నిరంతర సమన్వయం కొనసాగిస్తోంది.

**NSD**

-----------------------------------

**PM-NATIONAL SPORTS DAY**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్‌కు నివాళులర్పించారు. భారత హాకీలో మేజర్ ధ్యాన్ చంద్ ప్రతిభ తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉందని  సామాజిక మాధ్యమం పోస్ట్‌లో  మోదీ  అన్నారు. క్రీడాభిమానులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, వారి అంకితభావం, అభిరుచి  పట్టుదల దేశానికి గర్వకారణమని ప్రధానమంత్రి అన్నారు.

**NSD**

-----------------------------------

**MANDAVIYA-NATIONAL SPORTS DAY**

కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఈరోజు న్యూఢిల్లీలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్‌కు పుష్పాంజలి ఘటించారు. మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం

జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటారని డాక్టర్ మాండవియా, మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఫిట్ ఇండియా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో, దేశవ్యాప్తంగా 'వన్ అవర్ ఆన్ ది ప్లేయింగ్ ఫీల్డ్' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతి వారం కనీసం ఒక గంట ఆట మైదానంలో గడిపి, తమను తాము ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉంచుకోవాలని డాక్టర్ మాండవియా పిలుపునిచ్చారు.

**BYTE- DR MANSUKH MANDAVIYA**

**NSD**

----------------------------------

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో దేశ, విదేశీ ప్రజలతో తన ఆలోచనలను పంచుకోనున్నారు. కాగా నెలవారీగా ప్రసారమయ్యే ఈ రేడియో కార్యక్రమంలో ఇది 137వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్ అంతటా, ఏఐఆర్ న్యూస్ వెబ్‌సైట్‌లో, న్యూస్ ఆన్ ఎయిర్ మొబైల్ యాప్‌లో ప్రసారం అవుతుంది. అలాగే, ఏఐఆర్ న్యూస్, డీడీ న్యూస్, పీఎంఓ, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖల యూట్యూబ్ ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసారం ముగిసిన వెంటనే ఈ కార్యక్రమ తెలుగు అనుమాదాన్ని వినవచ్చు.

**NSD**

----------------------------------

**INDIA-US DEAL FOR JAVELIN MISSILE**

భారత సైనిక అవసరాల కోసం జావెలిన్ ట్యాంక్ విధ్వంసక క్షిపణి వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు భారత్ అమెరికాతో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. భుజంపై మోసుకుని పోగలిగే ఈ ఆయుధానికి భారత్ అధికారికంగా కొనుగోలుదారుగా మారింది. అదే సమయంలో, మన దేశంలో దీని అంతిమంగా ఉమ్మడిగా ఉత్పత్తి చేయటం కోసం ఇరు దేశాలు కృషి చేస్తున్నాయి. జావెలిన్ కొనుగోలు కోసం భారత సైన్యం ఒక ఆసక్తి తెలుపుతూ అంగీకార పత్రంపై సంతకం చేసిందని భారత్ లోని అమెరికా రాయబార కార్యాలయం కాన్సులేట్లు నిన్న

ఒక ప్రకటనలో తెలిపాయి. ఈ పరిణామాన్ని అమెరికా స్వాగతిస్తోందని కూడా రాయబార కార్యాలయం పేర్కొంది. భారత్ లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ మాట్లాడుతూ, ఈ ఒప్పందం భారత సైన్యానికి అమెరికా అందిస్తున్న అపారమైన మద్దతుకు నిదర్శనమని, అలాగే ఇరుదేశాల రక్షణ పరిశ్రమలు కలిసి పనిచేయడానికి కొత్త అవకాశాలను సృష్టిస్తుందని అన్నారు.

**NSD**

-----------------------------------

**IIP- JULY**

పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (IIP) ప్రకారం, దేశ పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధి ఈ ఏడాది జూలైలో వార్షిక ప్రాతిపదికన 6.7 శాతం పెరిగింది. సవరించిన జూన్ స్థాయి నుండి వృద్ధి వేగం తగ్గినప్పటికీ, పారిశ్రామిక కార్యకలాపాలు ఆరోగ్యకరమైన వేగంతో ఉన్నాయని జూలై గణాంకాలు సూచిస్తున్నాయి. నిన్న విడుదల చేసిన ప్రభుత్వ గణాంకాల ప్రకారం, సూచీలో అత్యధిక వెయిటేజ్ ఉన్న తయారీ రంగం 7.3 శాతం వృద్ధి చెందగా, విద్యుత్ గ్యాస్ సరఫరా రంగం జూలైలో 8.7 శాతం వృద్ధిని నమోదు చేసింది.

**NSD**

-----------------------------------

**ODISHA HEAVY RAIN WARNING**

ఈరోజు వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉన్నందున, ఒడిశా వ్యాప్తంగా మరోసారి భారీ వర్షాలు కొనసాగనున్నాయని భారత వాతావరణ శాఖ IMD తెలిపింది. ఆదివారం వర్షాలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉన్నందున, IMD పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ కారణంగా రాబోయే ఐదు రోజుల పాటు ఒడిశా అంతటా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున మత్స్యకారులను హెచ్చరించారు.

**NSD**

-----------------------------------

**HOCKEY INDIA-REWARD**

FIH హాకీ మహిళల ప్రపంచ కప్ బెల్జియం  నెదర్లాండ్స్ 2026లో చారిత్రాత్మక ఐదవ స్థానాన్ని సాధించినందుకు గాను, భారత మహిళల హాకీ జట్టుకు హాకీ ఇండియా రూ. 50 లక్షల నగదు పురస్కారాన్ని ప్రకటించింది. గురువారం నాడు ఆమ్‌స్టెల్వీన్‌లో జరిగిన 5వ/6వ స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ 5వ స్థానంలో ఉన్న జర్మనీపై 3-1 తేడాతో విజయం సాధించి సలీమా టెటే సారథ్యంలోని భారత మహిళల హాకీ జట్టు ఈ ఘనతను సాధించింది. 1974లో జరిగిన తొలి ఎడిషన్‌లో నాలుగో స్థానంలో నిలిచిన తర్వాత ఈ టోర్నమెంట్‌లో భారత్‌కు ఇదే అత్యుత్తమ ఫలితం.

**NSD**

----------------------------------

**ODISHA HEAVY RAIN WARNING**

A fresh spell of heavy rain is set to continue across Odisha as a low-pressure area is likely to form over the northwest Bay of Bengal today. The IMD has issued Orange Warnings for several districts, with rainfall activity expected to intensify further on Sunday. The weather system is likely to keep Odisha wet over the next five days, with rough sea conditions prompting a warning to fishermen. More from our Correspondent:

**[V/C-Prakash Dash]**

In Odisha, the India Meteorological Department (IMD) says an upper-air cyclonic circulation over the North Bay of Bengal and adjoining West Bengal-Bangladesh coasts is likely to trigger formation of a low-pressure area over the northwest Bay of Bengal and adjoining north Odisha coast around today. Orange Warning has been issued for Balasore, Keonjhar and Mayurbhanj districts, with heavy to very heavy rain likely at isolated places. On Sunday, six districts-Balasore, Bhadrak, Jagatsinghpur, Keonjhar, Kendrapara and Mayurbhanj-are under Orange Warning. The IMD has also issued a Red Warning for Mayurbhanj on Monday, forecasting heavy to very heavy rain with extremely heavy rain at isolated places. Rain and thunderstorms are likely to continue for the next five days. Sea conditions will remain rough and fishermen have been advised not to venture into the sea.

## MANDAVIYA-NATIONAL SPORTS DAY

Union Youth Affairs and Sports Minister Dr Mansukh Mandaviya today paid floral tribute to Indian hockey legend Major Dhyan Chand on the occasion of National Sports Day in New Delhi. Talking to the media, Dr Mandaviya said that National Sports Day is celebrated every year to commemorate the birth anniversary of Major Dhyan Chand. He said with the aim of taking the Fit India Movement forward, 'One Hour on the Playing Field' programme has been organized across the nation. Dr Mandaviya also called upon everyone to spend at least one hour on the playing field every week and keep themselves fit and healthy. He emphasized that a fit youth and a healthy society are essential for building a prosperous nation.

**BYTE- DR MANSUKH MANDAVIYA**

## PM-NATIONAL SPORTS DAY

Prime Minister Narendra Modi today paid homage to the Indian Hockey Legend Major Dhyan Chand on the occasion of National Sports Day. In a social media post, Mr Modi said that Major Dhyan Chand's brilliance in Indian Hockey continue to inspires generations. Extending his greetings to all sports lovers, the Prime Minister said that their dedication, passion and determination make the nation proud.

## PM-DEPARTURE STATEMENT

Prime Minister Narendra Modi has left for his four-day visit to Uzbekistan and Kyrgyz Republic this morning. In his departure statement, Mr Modi expressed confidence that his visit to Uzbekistan and the Kyrgyz Republic will strengthen India's strategic partnerships in Central Asia and deepen the civilisational connection with the region. He said that in recent years, India-Uzbekistan Strategic Partnership has seen significant advancement. The Prime Minister said that he is looking forward to having discussions with the President of Uzbekistan, Shavkat Mirziyoyev on further deepening cooperation in trade and investment, digital connectivity, defence, energy, and on advancing the shared visions of Viksit Bharat and Yangi Uzbekistan. Mr Modi said that he will also visit the Shastri Memorial and the Mahatma Gandhi Centre at the Tashkent State University of Oriental Studies which is a tribute to the close cultural and people-to-people ties that bind the two countries. The Prime Minister said that at the invitation of President of the Kyrgyz Republic, Sadyr Zhaparov, he will travel to Bishkek to participate in

the 26th SCO Summit. Mr Modi said that he is looking forward to advancing India's vision for the region, anchored in Security, Connectivity and Opportunity, and to working with fellow members for a region free from the scourge of terrorism, separatism and extremism, which continue to threaten peace and stability in neighbourhood and beyond. The Prime Minister said that during his visit to the Kyrgyz Republic, he will also meet President Zhaparov and other SCO leaders, and will attend the Opening Ceremony of the 6th World Nomad Games.

**PM VISIT INTERVIEW**

In a special conversation with Akashvani News, India's Ambassador to Uzbekistan Smita Pant, said that the relations between the two countries are strengthening rapidly and during the Prime Minister's visit, there will be discussion on increasing cooperation in all areas. She said that the business between two countries has increased manifold in last few years and during the Prime Minister's visit both countries will discuss to improve connectivity and reduce the bottlenecks.

**(S/B- 1.55 TO 3.05 OF THE INTERVIEW CLIP)**

**INDIA-US DEAL FOR JAVELIN MISSILE**

India has signed a deal with the US for the acquisition of Javelin anti-tank guided missile systems for the Indian Army. This marks India's formal entry as a customer of the famed shoulder-fired weapon even as both countries work towards its eventual joint production in India. The US Embassy & Consulates in India in a statement yesterday said that the Indian Army had signed a Letter of Offer and Acceptance (LOA) for the purchase of the Javelin. The embassy also said that the United States welcomes the Indian Army's signing of a Letter of Offer and Acceptance (LOA) for the purchase of the Javelin. US Ambassador to India, Sergio Gor said the agreement demonstrated the depth of American support for the Indian Army and created new opportunities for our defense industries to work together. It said the landmark signature further strengthens the U.S.-India Major Defense Partnership by demonstrating the depth of ongoing U.S. support to the Indian Army. It also opens discussions on mutually beneficial co-production and additional opportunities to strengthen the defense industrial bases of both countries.

**IIP- JULY**

India's Industrial output growth, as measured by the Index of Industrial Production (IIP), expanded by 6.7 per cent in July this year on an annual basis. The July data indicates that industrial activity continued to expand at a healthy pace, although the pace of growth moderated from the revised June level. The sharp upward revision in June's IIP growth to 8.8 per cent from 7.3 per cent also indicates that the industrial momentum entering the July quarter was stronger than initially estimated. According to government data released today, Manufacturing, which carries the heaviest weight in the index, grew by 7.3 percent, while electricity and gas supply posted a 8.7 percent expansion in July. Water supply, sewerage and waste management rose by 7.4 per cent. However, the mining sector proved to be a laggard, posting a negative growth of 0.9 per cent last month.

**HOCKEY INDIA-REWARD**

Hockey India has announced a cash award of Rs 50 lakh for the Indian Women's Hockey Team in recognition of their historic fifth-place finish at the FIH Hockey Women's World Cup Belgium and Netherlands 2026. Salima Tete's side sealed the milestone with a 3-1 win over World No. 5 Germany in the 5th/6th place classification match in Amstelveen yesterday, marking India's best result at the tournament since they finished fourth at the inaugural edition in 1974. The team went through the campaign with just one defeat, holding higher-ranked sides China, England and Australia to draws and recording a 6-1 win over South Africa, before completing their run under chief Coach Sjoerd Marijne with the win over Germany.

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani at 11 AM on Sunday. It will be the 137th episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**DAY- NEPAL FLASH FLOOD**

The death toll from devastating flash floods in Nepal and Tibet has risen to 626 this morning, with over 2000 people remain missing. Police had recovered 233 bodies in Chitwan, 158 in Nawalparasi East, 48 in Gorkha, 47 in Nawalparasi West, 45 in Dhading, 41 in Nuwakot, 31 in Tanahun and 13 in Rasuwa. Search and rescue operations are underway across the affected districts of the Himalayan nation. Officials said that the police are coordinating with residents and other agencies to locate missing people and assist those stranded by the floods. Rescued people are being taken from high-risk areas to safer locations. Additionally, the search and rescue officials are working to clear roads blocked by flood debris and landslides to reopen access and facilitate relief operations.

The Ministry of External Affairs yesterday said that 320 Indian nationals remain uncontactable or are reportedly missing following the flash flood tragedy on Wednesday. External Affairs Ministry spokesperson Randhir Jaiswal said, around 100 people of Indian origin, holding other nationalities also remain uncontactable. Addressing the media in New Delhi, Mr Jaiswal said that 63 Indian nationals working at Trishuli-1 Hydropower Project were rescued from the affected area.

Mr Jaiswal said that on the Chinese side, around 400 Indian nationals are safe and in contact with their families. Mr Jaiswal said that the government has set up a control room in the Ministry of External Affairs, which is working round the clock. He said, Indian embassies, both in Kathmandu and Beijing, have also set up 24 X 7 helplines. The facility has been set up to coordinate rescue, relief, and tracking efforts for Indian nationals affected by the disaster. Citizens seeking information or assistance can contact the MEA Control Room via telephone (+91 11 2308 8718, +91 11 2308 8719, +91 11 2301 2113), WhatsApp (+91 9968291988), or email(situationroom@mea.gov.in). The ministry is alslo maintaining round-the-clock coordination through dedicated emergency contact lines operated by the Embassy of India in Kathmandu (+977 985 131 6807, +977 970 910 7500, +977 981 032 6117) and the Embassy of India in Beijing (+86 18514284905).

The massive flash flood that struck Nepal's Rasuwa on Wednesday originated in the Tibetan region of China. It swept through the transboundary Bhote Koshi River, leaving a trail of destruction in the country.